జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

08 ఏప్రిల్ 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 128

# చక్రబంధం

## హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలు

## 'కార్ పూలింగ్' ఒక్కటే మార్గమా?

**కిలోమీటరు ప్రయాణానికి గంటల నిరీక్షణ!**

**ఒంటరి ప్రయాణం – ఊపిరి సలపని రద్దీ**

**75 శాతం కార్లలో ఒక్కరే.. రోడ్లపై మోయలేని భారం**

**వానొస్తే వణుకుతున్న వంతెనలు**

**వర్షం కురిస్తే హైటెక్ సిటీ 'నరకద్వారం'గా మారుతోందా?**



**హైదరాబాద్ ఏప్రిల్ 07:** హైదరాబాద్ నగరం గ్లోబల్ ఐటీ హబ్‌గా ఎదుగుతున్న తరుణంలో, ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్య ఒక సవాలుగా మారింది. లక్షలాది మంది ఉద్యోగులు, వేల సంఖ్యలో వాహనాలు ఒకేసారి రోడ్లపైకి రావడం వల్ల కలిగే ఇబ్బందులను అధిగమించడానికి 'కార్ పూలింగ్' అనే సంప్రదాయం ఇప్పుడు అత్యవసరంగా మారింది.

**మౌలిక సదుపాయాలు జం పెరుగుతున్న వాహనాలు**

నగరంలో రోడ్ల విస్తరణ వేగంగా జరుగుతున్నప్పటికీ, వాహనాల సంఖ్య అంతకంటే వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో 75 శాతం కార్లలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రయాణించడం వల్ల రోడ్లన్నీ వాహనాలతో నిండిపోతున్నాయి. గంటకు 10 వేల వాహనాల రాకపోకలు సాగడం అనేది రవాణా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది.

**వర్షం కురిస్తే 'నరకప్రాయం'**

హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం కురిసినా ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు పోలీసులు ఇప్పుడు కార్ పూలింగ్ మరియు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వైపు మొగ్గు చూపాలని సూచిస్తున్నారు.

**'కార్ పూలింగ్' వల్ల బహుళ ప్రయోజనాలు**

ఆర్థిక భారం తగ్గుదల:లి పెట్రోల్, డీజిల్ ఖర్చులను పంచుకోవడం వల్ల నెలకు వేల

మిగతా 2లో

# మెజారిటీ తీర్పుపై మళ్ళీ మథనం..



**9 మంది సభ్యుల బెంచ్ విచారణ ఉత్కంఠ**

**హిందూ మత ఆచారం రాజ్యాంగ విరుద్ధమా?**

**ఐదేళ్ల న్యాయపోరాటంలో మరో మలుపు**

**శబరిమల 'రివ్యూ'పై దేశవ్యాప్త నిరీక్షణ**

**న్యాయమూర్తుల విభిన్న కోణాల విశ్లేషణ**

2

## కోల్‌కతాపై కన్నేస్తే

# పాక్ మ్యాప్ మారుతుంది

**55 ఏళ్ల కిందట రెండు ముక్కలు.**

**ఈసారి ఎన్ని ముక్కలో భగవంతుడికే ఎరుక!**

**ప్రతి దాడికి సిద్ధం..**

**రెచ్చగొడితే పాకిస్థాన్‌కు అంతమే**

**కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్.**



2

భారతదేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అత్యంత కఠినంగా స్పందించారు. ఇలాంటి చౌకబారు, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం పాకిస్థాన్‌కే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.



# 'క్లీన్ అసోం' మా లక్ష్యం

2

**అసోం గడ్డపై అక్రమాలకు తావులేదు**

**ఓటు బ్యాంకు రాజకీయం ఇక సాగదు..**

**చొరబాటుదారుల అడ్డాగా అస్సాంను మారనివ్వం.**

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా గర్జన**



## విజయన్ పాలన

# కాలం చెల్లింది

**కేరళ గడ్డపై సీఎం రేవంత్ రెడ్డి గర్జన**

**రేవంత్ రెడ్డి వర్సెస్ పినరయి విజయన్**

**కేరళ వేదికగా 'తెలంగాణ మోడల్' సవాల్**

**రెండు రాష్ట్రాల సీఎంల మధ్య 'వార్'**

**చర్చకు రేవంత్ సై.. విజయన్ నై!**

**కేరళలో గెలుపెవరిది?**

**యూడీఎఫ్ హవాపై రేవంత్ ధీమా!**

**కేరళ ఏప్రిల్ 07:** కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేరళ సీఎం పినరయి విజయన్‌పై నిప్పులు చెరిగారు. 120 నెలల విజయన్ పాలన కేరళను తిరోగమనంలోకి నెట్టిందని, యువతను పొరుగు దేశాలకు పారిపోయేలా చేసిందని తీవ్ర విమర్శలు గుప్పించారు.

"విజయన్ 120 నెలల పాలన – కేరళకు తీరని నష్టం"

పినరయి విజయన్ పదేళ్ల పాలనలో కేరళ అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో సరైన ఉపాధి అవకాశాలు లేక మేధావులు, నైపుణ్యం గల యువత విదేశాలకు వలస వెళ్తున్నారని, ఇప్పుడు కేరళలో కేవలం వృద్ధులు, చిన్న పిల్లలే మిగిలారని ఎద్దేవా చేశారు. యూడీఎఫ్

మిగతా 2లో

# అన్నదాతకు భరోసా

**యాసంగి ధాన్యం కొనుగోళ్లకు పచ్చజెండా**

**ధాన్యం విక్రయం.. రెండు రోజుల్లోనే చెల్లింపు**

**రైతు ఖాతాలోకి నేరుగా 'ధాన్యపు సిరి'**

**గన్నీ బ్యాగుల కొరతకు 'చెక్'**

**16 కోట్ల బస్తాలతో పౌరసరఫరాల శాఖ పక్కా ప్లాన్**

**రైతు శ్రేయస్సే ధ్యేయంగా మంత్రి ఉత్తమ్ మార్గదర్శనం**



**హైదరాబాద్, ఏప్రిల్ 7 :** తెలంగాణలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే కాకుండా, సకాలంలో చెల్లింపులు జరిపేలా పౌరసరఫరాల శాఖ పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.

**90 లక్షల టన్నుల లక్ష్యం – 8,251 కేంద్రాల వ్యూహం**

రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 148 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా, అందులో 90 లక్షల టన్నులను సేకరించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం రైతుల ముంగిటకే 8,251 కొనుగోలు కేంద్రాలను తీసుకొచ్చింది.

**48 గంటల్లోనే ఖాతాల్లోకి నగదు**

**అన్నదాతకు ఆర్థిక ఊరట:** గతంలో లాగా చెల్లింపుల కోసం రైతులు నెలల తరబడి వేచి

మిగతా 2లో

# ట్యాక్స్ తగ్గింపు.. భద్రత పెంపు

**సుదీర్ఘ ప్రయాణాలపై రవాణా శాఖ కొత్త రూల్**

**ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు చెక్**

2

**చట్టం లొసుగులు వెతికితే కఠిన చర్యలు**

**ఏపీ రవాణా రంగంలో నూతన అధ్యాయం**



# ముగిసిన 'మావోయిస్టు' అధ్యాయం

**ఏజెన్సీలో సరికొత్త అభివృద్ధి శకం**

**తుపాకీ నీడ నుంచి తారు రోడ్ల వైపు**

**కర్రెగుట్టల్లో మారుతున్న అభివృద్ధి చిత్రం**

**అటవీ ప్రాంతాల్లో 'రోడ్డు' మ్యాప్**

**డీజీపీ పర్యటనతో ఏజెన్సీలో కొత్త ఉత్సాహం**

**ఉద్యమాన్ని వీడండి.. ఊరి అభివృద్ధిలో భాగమవ్వండి**

**మావోయిస్టులకు డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు**



**హైదరాబాద్ ఏప్రిల్ 07:** తెలంగాణ రాష్ట్రం నక్సలిజం నుండి పూర్తి విముక్తి పొందిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న అటవీ ప్రాంతాలు ఇప్పుడు రోడ్లు, మౌలిక వసతులతో సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయని ఆయన వెల్లడించారు.

**"కర్రెగుట్టల" కోటలో వెలుగులు:**

బాహ్య ప్రపంచంతో అనుసంధానం

ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని 'కర్రెగుట్టలు' ప్రాంతం సుదీర్ఘకాలం పాటు మావోయిస్టుల ప్రాబల్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు. అయితే, ఇప్పుడు అక్కడ 13 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తి కావడం ఒక చారిత్రాత్మక మార్పుగా డీజీపీ అభివర్ణించారు. ఏ ప్రాంతమైనా బాగుపడాలంటే

మిగతా 2లో

## చక్రబంధం

రూపాయల ఆదా అవుతుంది. వాహనాల సంఖ్య తగ్గితే ట్రాఫిక్ క్లియర్ అయ్యి త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చు.వాహనాల కాలుష్యం తగ్గి నగర వాతావరణం మెరుగుపడుతుంది.
సామాజిక అనుబంధం:తోటి ఉద్యోగులతో కలిసి ప్రయాణించడం వల్ల ప్రయాణంలో బోర్ కొట్టదు, పైగా కొత్త మిత్రులు పరిచయమవుతారు. అందుబాటులో ఉన్న సాంకేతికత ప్రస్తుతం మన మధ్య క్విక్ రైడ్ , పూలిట్ వంటి యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా సురక్షితంగా రైడ్ షేరింగ్ చేసుకోవచ్చు. మియాపూర్ నుండి గచ్చిబౌలి, కూకట్‌పల్లి నుండి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి కీలక రూట్లలో ఈ సేవలు ఇప్పటికే ప్రాచుర్యం పొందాయి.

**భద్రతే ముఖ్యం: తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

కార్ పూలింగ్ సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, కొన్ని భద్రతా పరమైన జాగ్రత్తలు తప్పనిసరి అనధికారిక గ్రూపుల కంటే, అధికారిక యాప్‌ల ద్వారా ప్రయాణించడం వల్ల ఉద్యోగులకు (ముఖ్యంగా మహిళలకు) భద్రత ఉంటుంది. ప్రయాణ ఖర్చుల విషయంలో ముందే ఒక అంచనాకు రావడం వల్ల వివాదాలను నివారించవచ్చు. నేరుగా గమ్యస్థానానికి వెళ్లే రూట్లను ఎంచుకోవడం వల్ల సమయం వృధా కాదు.రవాణా సమస్యకు ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు తోడుగా, పౌరులుగా మనం తీసుకునే చిన్న మార్పు పెద్ద ఫలితాన్ని ఇస్తుంది. లి"కార్ పూలింగ్ - స్మార్ట్ ప్రయాణానికి తొలి అడుగు" మనం మారదాం.. ట్రాఫిక్ కష్టాల నుండి నగరాన్ని విముక్తం చేద్దాం!

## విజయన్ పాలన 'కాలం చెల్లింది'

అధికారంలోకి వస్తే యువతను తిరిగి రాష్ట్రానికి రప్పించి, ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**తెలంగాణ మోడల్‌పై ఓపెన్ ఛాలెంజ్**

తెలంగాణలో తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పినరయి విజయన్ సహా ఎల్డీఎఫ్ నేతలు ఎవరైనా వచ్చి పరిశీలించవచ్చని రేవంత్ రెడ్డి సవాల్ విసురుతూ లేఖ రాశారు. "మీరు కేసీఆర్ పాలన గురించి మాట్లాడుతున్నారు, కానీ ప్రజలు ఆ పాలన నచ్చకే ఆయనను ఇంటికి పంపారు. ఇప్పుడు కేరళలో మీ వంతు వచ్చింది" అని రేవంత్ స్పష్టం చేశారు.

**మోదీ - విజయన్ మధ్య 'సీక్రెట్ ఒప్పందం'?**

కేరళ ముఖ్యమంత్రిపై రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. పినరయి విజయన్‌కు గాడ్ ఫాదర్ ప్రధాని మోదీయేనని, ఢిల్లీలోని పెద్దల అండతోనే విజయన్ తనపై ఉన్న కేసుల నుండి బయటపడుతున్నారని విమర్శించారు. "ఢిల్లీలో ఒక మోదీ ఉంటే, తిరువనంతపురంలో మరో మోదీ (విజయ్) ఉన్నారు" అంటూ వారిద్దరి మధ్య రహస్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

**వారసత్వ అభివృద్ధిపై రేవంత్ వ్యాఖ్యలు**

కేరళ ఇప్పుడు అనుభవిస్తున్న 'సక్సెస్ స్టోరీ' పినరయి విజయన్ వల్ల వచ్చింది కాదని రేవంత్ పేర్కొన్నారు. ఉమెన్ చాందీ, కరుణాకరణ్ వంటి నేతలు వేసిన పునాదుల వల్లనే కేరళ అభివృద్ధి చెందిందని, విజయన్ కేవలం ఆ పేరును వాడుకుంటున్నారని మండిపడ్డారు.

**రేవంత్ సవాల్‌ను తిరస్కరించిన పినరయి విజయన్**

తనతో చర్చకు రావాలన్న రేవంత్ రెడ్డి సవాల్‌పై పినరయి విజయన్ ఘాటుగా స్పందించారు. "రేవంత్ రెడ్డితో చర్చించాల్సిన అవసరం నాకు లేదు. ఆయన పాలనపై తెలంగాణ ప్రజలు, అక్కడ ఉన్న రాజకీయ పార్టీలు చూసుకుంటాయి" అని సమాధానమిచ్చారు. కేరళ ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి జోక్యంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.తెలంగాణలో కేసీఆర్‌ను గద్దె దించిన జోష్‌తో ఉన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు కేరళలో విజయన్‌ను అదే రీతిలో ఢీకొంటున్నారు. అయితే కేరళ ప్రజలు ఎవరి వైపు నిలుస్తారో తెలియాలంటే ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాలి.

## ముగిసిన 'మావోయిస్టు' అధ్యాయం

మౌలిక వసతులు, భద్రత రెండూ ఉండాలని, అందుకే పామునూరులో పోలీస్ ఔట్ పోస్ట్‌తో పాటు ఇంటర్ ఏజెన్సీ కోఆర్డినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**అడవి బిడ్డలకు అండగా.. ఇంటింటికీ సౌకర్యాలు**

గూడాల్లో నివసించే వారికి కనీస సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డీజీపీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పామునూరు గ్రామస్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, సోలార్ లాంతర్లను పంపిణీ చేశారు. అజ్ఞాతంలో ఉన్న ఆరుగురు వ్యక్తులు కూడా ప్రధాన స్రవంతిలోకి రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

**ఎకో టూరిజం: ప్రకృతి ఒడిలో సరికొత్త ఆదాయ వనరులు**

అటవీ చట్టాలను ఉల్లంఘించకుండానే ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నట్లు ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ తెలిపారు. గతంలో తాడ్వాయి వరకే పరిమితమైన ఎకో టూరిజాన్ని, ఇప్పుడు దట్టమైన అడవుల్లోకి, వాటర్ ఫాల్స్ వరకు విస్తరిస్తామన్నారు. దీనివల్ల స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.

**"అరైవ్ అలైవ్": రోడ్డు భద్రతపై డీజీపీ హెచ్చరిక**

ములుగు జిల్లా వెంకటాపూర్‌లో జరిగిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో డీజీపీ ప్రసంగిస్తూ.. రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించకుండా, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రాణాల మీదకు తెస్తుందని, ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

## అన్నదాతకు భరోసా

చూడాల్సిన అవసరం లేదు. ధాన్యం విక్రయించిన కేవలం రెండు రోజుల్లోనే (48 గంటల్లో) నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**'సన్నాల'కు రికార్డు ధర.. 16 కోట్ల గన్నీ బ్యాగులు సిద్ధం**

సాధారణ రకానికి క్వింటాకు రూ.2,369 మద్దతు ధర ప్రకటించగా, సన్న రకాలకు రూ.2,389 చెల్లించనున్నారు. ధాన్యం నిల్వ కోసం ఎక్కడా కొరత రాకుండా 16 కోట్లకు పైగా గన్నీ బ్యాగులను ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలకు తరలించారు.

**హుజూర్‌నగర్ వేదికగా కొనుగోళ్ల శ్రీకారం**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని ప్రారంభించి రైతుల్లో భరోసా నింపారు. క్షేత్రస్థాయిలో ఐకేపీ, పిఏసిఎస్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

## మెజారిటీ తీర్పుపై మళ్ళీ మథనం..

న్యూఢిల్లీ ఏప్రిల్ 07: శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశంపై దాఖలైన రివ్యూ పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. స్త్రీలకు నెలలో మూడు రోజులు అంటరానితనం ఉండి, నాలుగో రోజు ఉండదని భావించడం రాజ్యాంగ విరుద్ధమని జస్టిస్ బి.వి. నాగరత్న స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని లిఆర్టికల్ 17లి అంటరానితనాన్ని రూపుమాపడానికే ప్రాథమిక హక్కుగా చేర్చబడిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. 9 మంది సభ్యులతో కూడిన విస్తృత ధర్మాసనం ఈ కీలక అంశాలను విభిన్న కోణాల్లో విశ్లేషిస్తోంది.

**రాజ్యాంగ స్ఫూర్తి వర్సెస్ మత వివక్ష**

అంటరానితనం ఏ రూపంలో ఉన్నా అది రాజ్యాంగ ఉల్లంఘనే అని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 17 కేవలం కులపరమైన వివక్షకే పరిమితం కాదని, స్త్రీల పట్ల చూపే ఇలాంటి ఆచారాలకు కూడా వర్తిస్తుందా అన్న కోణంలో చర్చను లేవనెత్తారు. శతాబ్దాల నాటి ఆచారాలు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు అతీతం కాదని ఆమె వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

**2018 తీర్పు.. ఐదేళ్ల న్యాయ పోరాటం**

2018లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమలలో 10–50 ఏళ్ల మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేసింది. అప్పట్లో ఈ తీర్పు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన డజన్ల కొద్దీ రివ్యూ పిటిషన్లను ఇప్పుడు 9 మంది సభ్యుల బెంచ్ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.

**మత స్వేచ్ఛకు హద్దులు ఎక్కడ?**

ఒక మతం తన ఆచారాలను పాటించుకునే హక్కు ఉన్నప్పటికీ, అవి వ్యక్తిగత స్వేచ్ఛను లేదా గౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని ధర్మాసనం భావిస్తోంది. శబరిమల కేసు కేవలం ఒక ఆలయానికి సంబంధించింది మాత్రమే కాకుండా, దేశంలోని అన్ని మతపరమైన స్థలాల్లో మహిళల హక్కులకు ఒక దిక్సూచిగా మారనుంది.

**అంటరానితనంపై న్యాయమూర్తి సూటి ప్రశ్న**

"ఒక నెలలో కొన్ని రోజులు అంటరానితనం ఉండి, మిగిలిన రోజుల్లో ఉండదని ఎలా అనుకుంటారు?" అని జస్టిస్ నాగరత్న వేసిన ప్రశ్న విచారణలో కీలక మలుపుగా మారింది. జీవసంబంధమైన ప్రక్రియల ఆధారంగా మహిళలను దూరం పెట్టడం వివక్ష కిందికే వస్తుందా అన్న అంశంపై న్యాయమూర్తులు లోతుగా చర్చిస్తున్నారు. "విశ్వాసం పేరుతో మహిళలపై వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. జస్టిస్ నాగరత్న చేసిన ఈ వ్యాఖ్యలు రాబోయే తీర్పులో అత్యంత కీలకంగా మారే అవకాశం ఉంది.

## కోల్‌కతాపై కన్నేస్తే పాక్ మ్యాప్ మారుతుంది

**న్యూఢిల్లీ ఏప్రిల్ 07:** భారతదేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అత్యంత కఠినంగా స్పందించారు. ఇలాంటి చౌకబారు, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం పాకిస్థాన్‌కే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. భారత భూభాగంపై, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో ఊహించడం కూడా కష్టమని, అది కేవలం భగవంతుడికే తెలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

**గత చరిత్రను మర్చిపోవద్దు: పాకిస్థాన్ రక్షణ మంత్రికి హితవు!** పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్‌నాథ్ సింగ్ గత చరిత్రను గుర్తు చేశారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఇవ్వకుండా ఉండాల్సింది. 55 ఏళ్ల క్రితం (1971లో) పాకిస్థాన్ రెండు ముక్కలైనప్పుడు ఆ పరిణామాలను వాళ్లు చవిచూశారు. ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని మాట్లాడాలి" అని ఆయన హెచ్చరించారు.

**కోల్‌కతాపై దాడి వ్యాఖ్యలు: పాకిస్థాన్ దుస్సాహసం!** భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారం బహిరంగంగా బెదిరించారు. ఈ వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే విధంగా ఉన్నాయి.

**కేంద్రంపై తృణమూల్ కాంగ్రెస్ విమర్శల జడివాన!**

పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఎంపీ అభిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు డిమాండ్ చేశారు. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా మౌనంగా ఉండటంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

**పీఓకేను తిరిగి పట్టుకునే ధైర్యం ఉందా? - అభిషేక్ బెనర్జీ!** ౹వీజ ఎంపీ అభిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. "ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలి. మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు. పాక్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం కూడా ప్రధానికి లేదని విమర్శించారు.

**పధాని మోదీ మౌనంపై మమతా బెనర్జీ ప్రశ్నలు!** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం ప్రధాని మోదీ మౌనాన్ని తప్పుపట్టారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న వ్యాఖ్యలపై భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ప్రధాని ఎందుకు హెచ్చరించలేకపోతున్నారని ఆమె నిలదీశారు. ఈ విషయంలో ప్రధాని రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు భారత రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక పాక్ తీరును ఖండిస్తుండగా, ౹వీజ విమర్శలు కేంద్ర ప్రభుత్వ జాతీయ భద్రతా విధానాన్ని ప్రశ్నిస్తున్నాయి."

## 'క్లీన్ అసోం మా లక్ష్యం

పథర్‌కండి (అసోం) ఏప్రిల్ 07: అసోం అసెంబ్లీ ఎన్నికల సమరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రచార పర్వాన్ని హోరెత్తించారు. పథర్‌కండిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన కాంగ్రెస్ పార్టీపై, రాహుల్ గాంధీపై విమర్శనాస్త్రాలు సంధించారు. అసోం గడ్డను అక్రమ చొరబాటుదారుల అడ్డాగా మార్చాలన్న ప్రతిపక్షాల కుట్రలను సాగనివ్వబోమని ఆయన తేల్చిచెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాటుదారులను గుర్తించి ఒక్కొక్కరిని దేశం దాటిస్తామని సంచలన ప్రకటన చేశారు.
ప్రత్యేక ఉప శీర్షికలు:

**కాంగ్రెస్ హయాంలో చొరబాటుదారులకు 'రెడ్ కార్పెట్'!**

"రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను.. అసోంను చొరబాటుదారుల జోన్‌గా మారనివ్వం" అంటూ అమిత్ షా హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం 1983లో ఐఎండీటీ చట్టాన్ని తెచ్చి చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని ఆరోపించారు. సీఏఏ అమలులోకి వస్తే అక్రమ వలసదారులకు తావుండదని తెలిసి, కాంగ్రెస్ కావాలనే దాన్ని అడ్డుకుంటోందని మండిపడ్డారు.

**గుజరాతీలను అవమానిస్తే సహించం - ఖర్గేపై ఫైర్!**

గుజరాత్‌ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై అమిత్ షా నిప్పులు చెరిగారు. "గాంధీజీ, సర్దార్ పటేల్, విక్రమ్ సారాభాయ్ వంటి మహానుభావులను అందించిన గడ్డను నిరక్షరాస్యులని పిలవడానికి ఎంత ధైర్యం? ఇలాంటి వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**'పాములు' అని తిడితే భయపడే ప్రసక్తే లేదు!**

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను పాములతో పోల్చిన ఖర్గే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విరుద్ధమని షా అన్నారు. "ఖర్గే గారూ.. ఈ వేదికపైకి వచ్చి చూడండి, మీ ముందే వేలాది మంది బీజేపీ కార్యకర్తలు ఉన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ భాషా స్థాయి దిగజారిపోయింది" అని ఎద్దేవా చేశారు.

**ఇటలీ మూలాలు ఉన్నవారికి 'శ్రీభూమి' విలువ ఏం తెలుసు?**

కరీంగంజ్ పేరును 'శ్రీభూమి'గా మార్చడంపై స్పందిస్తూ రాహుల్ గాంధీపై షా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. "ప్రాంతీయ భావాలపై అవగాహన లేని ఇటలీ మూలాల నేతలకు ఈ పేరు మార్పు ప్రాముఖ్యత ఎలా తెలుస్తుంది?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ హయాంలోనే అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా దక్కిందని గుర్తు చేశారు.

**జాతి, మాటి, భేటీ రక్షణే మా లక్ష్యం!**

అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని అమిత్ షా పునరుద్ఘాటించారు. అసోంతో పాటు పశ్చిమ బెంగాల్‌లో కూడా ఈసారి 'పరివర్తన' (మార్పు) ఖాయమని, అక్కడ కూడా చొరబాటుదారులను ఏరిపారేస్తామని ధీమా వ్యక్తం చేశారు."అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రసంగం జాతీయవాదం మరియు చొరబాటుదారుల ఏరివేత చుట్టూ తిరిగింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను ఎండగడుతూనే, స్థానిక సంస్కృతి పట్ల బీజేపీ నిబద్ధతను ఆయన చాటిచెప్పారు."

## ట్యాక్స్ తగ్గింపు.. భద్రత పెంపు

**అమరావతి ఏప్రిల్ 07**: రాష్ట్రంలో ప్రజా రవాణా వాహనాల ప్రమాదాల నివారణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడే ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు ఇక కాలం చెల్లిందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో రహదారి భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**స్లీపర్ బస్సుల రద్దు దిశగా అడుగులు.. కేంద్రానికి లేఖ**

ప్రస్తుతం జరుగుతున్న అగ్ని ప్రమాదాల్లో మెజారిటీ స్లీపర్ బస్సుల వల్లే సంభవిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ప్రయాణికుల రక్షణ దృష్ట్యా స్లీపర్ బస్సులను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో అవసరమైతే ఈ తరహా బస్సులను రాష్ట్రంలో పూర్తిగా నిషేధించేందుకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

**అతివేగానికి కళ్లెం: రూ. 40 కోట్లతో స్పీడ్ గన్‌ల ఏర్పాటు**

రహదారులపై రక్తపాతానికి ప్రధాన కారణమైన అతివేగాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతర నిఘా ఉంచేందుకు లిరూ. 40 కోట్లతో అత్యాధునిక స్పీడ్ గన్‌లనులి ఏర్పాటు చేయనున్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయం కంటే ముందుగా వెళ్లేందుకు అతివేగంగా నడిపే బస్సులను నగర శివార్లలోనే నిలిపివేసేలా కొత్త నిబంధనలు తీసుకురానున్నారు.

**పన్నుల తగ్గింపు.. డ్రైవర్ల భద్రతకు కొత్త రూల్స్**

రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వాహనాల తాకిడి పెరగడానికి కారణమైన అధిక పన్నుల విధానాన్ని ప్రభుత్వం సమీక్షించనుంది. ఇతర రాష్ట్రాలతో సమానంగా టాక్సేషన్ తగ్గించడం ద్వారా స్థానిక రవాణా రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు, సీట్లపై విధించే పన్నును కూడా తగ్గించనున్నారు. అలాగే, లి300 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలి ప్రయాణించే బస్సుల్లో ఖచ్చితంగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలనే నిబంధనను తప్పనిసరి చేశారు.

**మానవ తప్పిదాలపై నిఘా.. కఠిన పర్యవేక్షణ** కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లి ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమని మంత్రి విశ్లేషించారు. చట్టంలోని లొసుగులను వాడుకుని నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు ఆపరేటర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రవాణా, పోలీస్, ఫైర్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాద రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలని మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారు.

### అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్పీ రాంబాబు

**చేగుంట ఏప్రిల్ 7 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో రోల్ మోడల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందాయిపేట పూర్వ విద్యార్థి డాక్టర్ ఎస్.పి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, విద్యార్థులు ఏకాగ్రతతో, ఓపికతో చదివినప్పుడే విద్యార్థులకు చదువు అర్థమవుతుందని వారు అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలలో తెలుగు మీడియం లో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించి, గాంధీ హాస్పిటల్ లో అసోసియేట్ ప్రొఫెసర్, సివిల్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నానని, మీరు కూడా కష్టపడి చదివితే నాకంటే మీరు ఉన్నత స్థాయిలో ఉంటారు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, సౌజన్య, స్వప్న, దామోదర్, శంకర్, సలీం, శ్రీనివాస్,రాములు, యాదగిరి బంగారయ్య పూర్వ విద్యార్థులు తాలూకా సాయిబాబా, సిద్ధిరాములు, చల్లా లక్ష్మణ్ చల్లా రామకృష్ణ,మోజా మిల్ తదితరులు పాల్గొన్నారు



మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
బుధవారం 08-04-2026

# ఇబ్రహీంపూర్ గ్రామంలో భూ భారతిలో భాగంగా భూ రీ సర్వే

## భూముల రీ సర్వే తో రైతుల సమస్యలకు పరిష్కారం

## ఆర్డిఓ జయచంద్ర రెడ్డి

**చేగుంట ఏప్రిల్ 07 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో భూభారతిలో భాగంగా భూరి సర్వే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి హాజరయ్యారు, రైతులకు భూ రీ సర్వే పై అవగాహన కల్పించి భూములకు సంబంధించిన సమస్యలపై అడిగి తెలుసుకున్నారు, మండలంలో నాలుగు గ్రామాలను ఎంపిక చేయగా నేడు ఇబ్రహీంపూర్ గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు, వందల సంవత్సరాలుగా భూమికాస్తు చేస్తూ రైతులు జీవనం కొనసాగిస్తున్నారని నేడు అటవీ శాఖ అధికారులు ఆ భూములో అటవీశాఖ సంబంధించిన భూములు అంటూ రైతులకు సూచించడంతో పంటలు పండించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోయారు, ఈ సందర్భంగా ఆర్డీవో జయ చంద్రారెడ్డి, అటవీ శాఖ అధికారి గీత, జిల్లా సర్వే ఏ డి కిషన్, లు మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాల నుండి రైతులు కబ్జాలో ఉన్నారో ఆ భూమి అడటవీ శాఖకు సంబంధించిందా కాదా అని భూమి రీ సర్వే నిర్వహించి ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని వారు తెలిపారు, సర్వే నిర్వహించి పాత రికార్డులను చూసి పూర్తి నివేదికను జిల్లా అధికారులకు పంపించి అధికారుల ఆదేశాల మేరకు పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, తహశీల్దార్ శివప్రసాద్, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ గీత, స్థానిక సర్పంచ్ జ్యోతి రామ్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జయభారత్ రెడ్డి, సుజాత, ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, గ్రామస్తులు నారాయణ రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.









# ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి సూర్యఘర్ పథకం దోహదం

## మంత్రి సవిత

**సోమందేపల్లి( గోరంట్ల),** ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ మఫ్త్ బిజిలీ యోజన' పథకం కీలకంగా మారుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఒ జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలం, సోమందేపల్లి ఎస్సీ కాలనీలో ఈ పథకం కింద ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ప్యానెల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశముందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2514 మంది లబ్ధిదారులకు ఉచితంగా సోలార్ ప్యానెల్లు అందజేస్తామని, సోమందేపల్లి మండలంలో 600 మంది లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. సౌర విద్యుత్ వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెరుగు తుందని, అదనంగా ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆదాయం జమ అవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందేలా అధికారులు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు పూర్తిగా చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సబ్సిడీ వివరాలు, దరఖాస్తు విధానం, సాంకేతిక సహాయం వంటి అంశాలను గ్రామ స్థాయిలో స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సోమందేపల్లి మండల కేంద్రంలో సుమారు రూ. 4 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, త్వరలో మిగిలిన పనులను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ మోసెస్ విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



# పండమేరు వంకపై కాజ్ వే నిర్మాణానికి శ్రీకారం

## ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో నిధులు మంజూరు

## పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఏబిఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడిని ఖండించిన సునీత

## వైసీపీ దుర్మార్గాలకు హద్దే లేదా అంటూ ఆగ్రహం

అనంతపురం రాప్తాడు నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వచ్చే మార్గంలో, లో-లెవెల్ కాజ్ వే నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీకారం చుట్టారు. మంగళవారం పండమేరు వంకపై లో-లెవల్ కాజ్ వే నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. రాప్తాడు మండల కేంద్రం నుంచి చిన్మయ నగర్, జేఎన్టీయు రహదారిలో ఉన్న పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీయూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవారు. వర్షాకాలం వచ్చిందంటే.. ఈ మార్గంలో ప్రయాణాలు నిలిచిపోయేవి. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పరిటాల సునీత ఇక్కడ కాజ్ వే నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పండమేరు వంక పై కాజ్ వే నిర్మాణం కోసం 4కోట్ల రూపాయల నిధులు అవసరం కాగా ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి మంజూరైన రూ. 2కోట్ల నిధులతో కాజ్ వే నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. చాలా రోజులుగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుండటంపై అంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ పండమేరు వంక మీదుగా వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడేవారని.. ఇక అలాంటి పరిస్థితి ఉండబోదన్నారు. నిర్ణీత గడువులోగానే ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని చెప్పారు...



పత్రికా కార్యాలయాలపై దాడి చేస్తారా..వైసీపీ ఎమ్మెల్యే సునీత ఆగ్రహం.. అమరావతి కుట్రలను ఆధారాలతో ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దాడులకు తెగబడుతారా అంటూ వైసీపీ నాయకులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసిన ఘటన మీద ఆమె తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర రాజధాని విషయంలో ఒక పార్టీ కుట్రలు చేస్తుంటే.. దానిని నిర్భయంగా నిలదీస్తే.. వైసీపీ నాయకులు దాడులు చేసేందుకు వచ్చారన్నారు. ఇది కచ్చితంగా పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఆంధ్రజ్యోతి కార్యాలయంపై గూండాల తరహాలో దాడులు చేయడం చూస్తుంటే.. వారి మనస్తత్వం గురించి తెలుస్తోందన్నారు. ఇందులో ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉండటం సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌తో పాటు అనేక మీడియా సంస్థలపై వైసీపీ వేధింపులకు పాల్పడిందని గుర్తు చేశారు. ఏబీఎన్ ఎండీ వేమూరి రాధాకృష్ణ ఇలాంటి వాటికి భయపడే వ్యక్తి కాదని.. గతంలో ఇలాంటి వ్యవహారాలు చాలా చూశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి తావులేదని.. దాడికి పాల్పడిన వారిపై హైదరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరును ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని.. ఆయన ఇలాంటి కుట్రలు ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖ చేసిన ఆర్ డి. ఒ. జి. సూర్యనారాయణ రెడ్డి



**చెన్నేకొత్తపల్లి:** శ్రీ సత్యసాయి జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ధర్మవరం రెవిన్యూ డివిజన్ ఇంచార్జి అధికారి జి సూర్యనారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన రెవిన్యూ రికార్థులను పరిశీలన చేశారు. రెవిన్యూ చట్టాలు అలాగే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులు వారు ఎదుర్కొంటున్న రెవిన్యూ భూ సమస్యలను ఎప్పటి కప్పుడే పరిస్కారం చేయాలని తహసీల్దార్ సురేష్ కుమార్ కు ఆదేశించారు. చుక్కల భూములు, 08భూములు, 22ఎ భూములు, వారసత్వపు హక్కులు కలిగిన భూములను సర్వే పూర్తి కానీ భూములను అలాగే రైతు పట్టాధారు పాసు పుస్తకాల కొరకు దరఖాస్తులు చేసికొనియున్న రైతులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నియమ నిబంధన లను అనుసరించి భూ సమస్యలు పరిస్కారం చూపాలని అయన ఆదేశించారు.

# కమతం నరేష్ కు రూ 25 వెల రూపాయలు జరిమాన

## ఎస్. ఐ. ఎస్ సత్యనారాయణ



చెన్నేకొత్తపల్లి,: శ్రీ సత్య సాయి జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోగల న్యామద్దెల గ్రామానికి చెందిన కే లోకేనాథ్ కుమారుడు కమతం నరేష్ కు రూ 25 వెల రూపాయల ను జరిమాన వేయడం జరిగిందని చెన్నేకొత్తపల్లి మండల ఎస్ ఐ ఎస్ సత్యనారాయణ ఒక ప్రకటనలొ పాత్రికేయులకు మంగళవారం తెలియచేసారు. ఎస్. ఐ తెలిపిన వివరాల మేరకు కమతం నరేష్ అను ముద్దాయి చెన్నేకొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ నందు ఇతని మీద గతంలో నేరం నంబర్ 47/2021 గా కేసు నమోదు అయ్యింది. అప్పట్లో ఈ నేరానికి సంబందించి గతంలో 447, 427 రీడ్ విత్ 34 లను భారతీయ శిక్షస్మృతి ప్రకారం సెక్షన్ లను పొందు పరచి ఇతనిని 06.02.2026వ తేదీన చెన్నేకొత్తపల్లి మండల తహశీల్దార్ వద్ద సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ చేయడమైనది అన్నారు. బైండ్ ఓవర్ చేసిన పిదప ఈ ముద్దాయి ఇచ్చిన బాండ్ ను ఉల్లంఘించినందులకు మంగళవారం చెన్నేకొత్తపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వద్ద హాజరు పరచి ఫోర్ఫీచర్ నిమిత్తం ఈ ముద్దాయి అయిన కమతం నరేష్ కు రూ 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఎస్ ఐ ఎస్ సత్యనారాయణ తెలియ చేశారు.

# మీడియా కార్యాలయాలపై దాడులు దుర్మార్గం

పుట్టపర్తి,;మీడియా కార్యాలయాలు, పత్రికా ప్రతినిధులు, యాజమాన్యాలపై దాడులు చేయడం హేమమైన చర్య అని ఐ టి డి పి అధ్యక్షులు కొత్తపల్లి జయప్రకాష్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదులో పత్రిక కార్యాలయం పైన జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు,ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రసార మాధ్యలపై దాడులు చేయడం సబబు కాదని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకు వస్తున్న మీడియా సంస్థలు గొంతు నొక్కాలని చూస్తే ప్రజలకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. భౌతిక దాడులకు పాల్పడడం, పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిలో దుండగుల వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీఎన్ సంస్థకు యాజమాన్యానికి ఆయన సంఘీభావం తెలిపారు.





# షూటింగ్‌కు బ్రేక్..

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి దొరికిన చిన్న విరామాన్ని ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లో ఎస్ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మక అడ్వెంచర్ డ్రామా 'వారణాసి' షూటింగ్‌లో నిమగ్నమై ఉండగా, ఆదివారం షూటింగ్‌కు సెలవు దినం కావడంతో తనదైన శైలిలో సేదదీరారు.ఇందులో భాగంగా పూల్ సైడ్ బ్లూ బికినీ మరియు రోబ్‌లో రిలాక్స్ అవుతూ దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, చాలా కాలం తర్వాత ఒక ఆదివారం తనకు నిజమైన విరామంగా అనిపించిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పూల్ దగ్గర కూర్చుని ఉప్పు, కారం చల్లిన పచ్చి మామిడికాయ ముక్కలను ఎంతో ఇష్టంగా తింటున్న వీడియోను పోస్ట్ చేయడంతో, ఆమెలోని 'దేశీ గర్ల్' వైబ్స్ ఇంకా ఏమాత్రం తగ్గలేదని ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు. షూటింగ్ నిమిత్తం ప్రస్తుతం ఇండియాలో ఉన్న ప్రియాంక, అమెరికాలో ఉన్న తన భర్త నిక్ జోనస్ మరియు కుమార్తె మాల్తీ మేరీలతో వీడియో కాల్ ద్వారా సుదీర్ఘంగా ముచ్చటించారు. ఈ క్రమంలో మాల్తీ తన తండ్రి నిక్‌కు నీళ్లు తాగిస్తూ సహాయం చేస్తున్న క్యూట్ ఫోటో నెటిజన్ల మనసు గెలుచుకోగా, మరో ఫోటోలో మాల్తీ తన నానమ్మ మధు చోప్రాతో కలిసి ఆడుకుంటూ కనిపించింది. రాజమౌళి -- మహేష్ బాబు కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రంలో ప్రియాంక చోప్రా 'మందాకిని' అనే అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుండటం విశేషం. ఏప్రిల్ 7, 2027న విడుదల కానున్న ఈ సినిమా కోసం అటు మహేష్ అభిమానులు, ఇటు ప్రియాంక ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విరాజ్‌పేట్‌లో ఘనంగా విజయ్ దేవరకొండ రష్మిక మందన్న రిసెప్షన్



సుమారు నెలన్నర క్రితం రాజస్థాన్‌లో అత్యంత ప్రైవేట్‌గా వివాహం చేసుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మంధాన తాజాగా కుటుంబ సభ్యులు, బంధువుల కోసం కర్ణాటకలోని విరాజ్‌పేట్ లో ఘనంగా రిసెప్షన్ నిర్వహించారు. ఈ వేడుక కొడవ సంప్రదాయాల నడుమ అద్భుతంగా జరిగి , అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. విరాజ్‌పేట్‌లోని ప్రసిద్ధ 'సెరినిటీ హాల్'లో జరిగిన ఈ రిసెప్షన్‌లో కొడవ సంస్కృతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రష్మిక మందన్న సంప్రదాయ కొడవ శారీలో మెరిసిపోగా, విజయ్ దేవరకొండ కూడా సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. హాల్‌ను సంప్రదాయ అలంకరణలతో అలంకరించి, వేడుకకు ప్రత్యేక శోభ తీసుకువచ్చారు. ఈ స్టార్ జంట వివాహం ఉదయ్‌పూర్‌లో అత్యంత సింపుల్‌గా, హడావుడి లేకుండా జరిగింది. ఆ వేడుకకు హాజరుకాలేని బంధువుల కోసం ఈ రిసెప్షన్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. పెళ్లి తర్వాత నెలన్నర గ్యాప్‌తో ఈ కార్యక్రమం జరగడం ప్రత్యేకంగా నిలిచింది. రిసెప్షన్‌కు విజయ్ దేవరకొండ కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. కొడగు ఆతిథ్యాన్ని అందిస్తూ, కొత్తల్లుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొడవ సంస్కృతి, సంప్రదాయ ఆహార వంటకాలను పరిచయం చేయడం వేడుకలో ప్రత్యేకంగా నిలిచింది. సెలబ్రిటీ కార్యక్రమం కావడంతో ఈ వేడుకను పూర్తిగా ప్రైవేట్‌గా నిర్వహించారు. కేవలం ఆహ్వానితులకు మాత్రమే అనుమతి ఉండగా, మీడియాకు ఎలాంటి ప్రవేశం లేదని తెలుస్తోంది. ఫంక్షన్ హాల్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పెళ్లి తర్వాత మొదటిసారి పుట్టింటికి వచ్చిన రష్మిక మందన్నకు ఆమె తండ్రి మదన్ మందన్న భారీ కానుక అందించారు. కుటుంబానికి చెందిన 'సెరినిటీ' అనే ఇంటిని రష్మిక పేరుపై రిజిస్టర్ చేసి బహుమతిగా ఇచ్చారు. ఈ గిఫ్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గీత గోవిందం సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ జంట, ఇప్పుడు నిజ జీవితంలోనూ ఒక్కటై కొత్త జీవితం ప్రారంభించడం అభిమానులను ఆనందపరుస్తోంది.

# అవును పెళ్లైంది... నలుగురు పిల్లలు !



దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందు తున్న త్రిష కృష్ణన్ గురించి సంచలన వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమె తన సుదీర్ఘ సినీ ప్రయాణానికి త్వరలోనే ముగింపు పలకబోతున్నారనే ప్రచారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులను మాత్రమే పూర్తి చేస్తూ, కొత్త సినిమాలకు సంతకం చేయకపోవడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న విశ్వంభర చిత్రం ఆమె కెరీర్‌లో చివరి సినిమా కావొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రముఖ సినీ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్ట్ చిత్ర లక్ష్మణన్ తన 'టూరింగ్ టాకీస్' ఛానెల్‌లో చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత ఊతమిచ్చాయి. త్రిష ఇకపై సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకు న్నారని, కొంతమంది నిర్మాతలు తనకు ఈ విషయాన్ని వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ వార్తలపై స్పందించిన త్రిష..అవును నేను సినిమాలు మానేసి ఒక పెద్ద వ్యాపార వేత్తని వివాహం చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను.మీ ఆలోచనలకి ఈ సమాధానం సరిపోతుందా, మీరు వార్తలు రావడానికి ఇది సరిపోతుందా..లేక ఇంకేదైన స్టఫ్ కావాలా అంటూ త్రిష గట్టిగా కౌంటర్ ఇచ్చింది.ఇక ఇదిలా ఉంటే తమిళ స్టార్ విజయ్.. త్రిష సంబంధంపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వస్తున్నాయి. వీరిద్దరూ లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నారనే ప్రచారం, అలాగే విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు కూడా ఈ రిటైర్మెంట్ గాసిప్‌కు మరింత ఊతమిచ్చాయి. ఇటీవల ఒక వివాహ వేడుకలో ఇద్దరూ ఒకే తరహా దుస్తుల్లో కనిపించడం, అక్కడి నుంచి కలిసి వెళ్లడం వంటి సంఘటనలు మీడియా దృష్టిని ఆకర్షించాయి. అయితే ఈ విషయాలపై వచ్చిన ప్రశ్నలకు త్రిష ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం మరింత అనుమానాలకు దారితీసింది. కాగా, త్రిష నటించిన కరుప్పు(తెలుగులో 'వీరభద్రుడు') విడుదలకు సిద్ధంగా ఉంది. ఫాంటసీ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు.

# ప్రభాస్ -సూర్య మల్టీస్టారర్ !



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ప్లాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట.

# సినీ చరిత్రలో మెగా మల్టీస్టారర్



సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడే కనిపించే అద్భుత కాంబినేషన్లలో ఒకటిగా 'జైలర్ 2' నిలవబోతోంది. ఒకే సినిమాలో నలుగురు సూపర్ స్టార్స్ కలిసి నటించబోతున్నారన్న వార్త సినీ వర్గాల్లో భారీ చర్చకు దారితీస్తోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, ఇప్పటికే ఘన విజయాన్ని అందుకున్న జైలర్‌కి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో రజనీకాంత్ నటనతో పాటు శివ రాజ్ కుమార్ ప్రత్యేక పాత్ర సినిమాకు అదనపు హైప్ తెచ్చింది. ఈ సీక్వెల్‌లో రజనీకాంత్‌తో పాటు మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ , బాలీవుడ్ స్టార్ షారూఖ్ ఖాన్ , కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కలిసి కనిపించనున్నట్లు సమాచారం. ఈ స్థాయి కాంబినేషన్ ఒకే సినిమాలో రావడం చాలా అరుదు.ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా షూటింగ్ జోరుగా సాగుతోంది. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారని, ఆయనకు సంబంధించిన కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే మోహన్‌లాల్‌పై కూడా కీలక సీన్స్ పూర్తి చేశారు. 'జైలర్ 2'ను హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. నలుగురు సూపర్ స్టార్స్ ఉండటంతో భారీ యాక్షన్ సన్నివేశాలు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయి. ఈ చిత్రానికి సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.'జైలర్' విజయంతో ఈ సీక్వెల్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. నలుగురు స్టార్ హీరోలు కలిసి నటించడంతో ఓపెనింగ్స్ రికార్డ్ స్థాయిలో ఉండే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..